ఈనాడు

# స్వజల ధార నిర్వహణపై ప్రజలకు అవగాహన

హుస్నాబాద్ గ్రామీణం, న్యూస్‌టుడే: స్వజల ధార పథకం కింద చేపట్టిన పనుల నిర్వహణపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు రీడ్స్ స్వచ్ఛంద సంస్థ సమన్వయకర్త శ్రీనివాస్ తెలిపారు. హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్)లో జరిగిన మాస్ మార్కింగ్ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడారు. 2003 నుంచి స్వజలధార పథకం కింద మండలంలోని బంజరుపల్లి, జిల్లెలగడ్డ, గుడాటిపల్లి, మోత్కులపల్లి, పందిల్ల, పొట్లపల్లి గ్రామాల్లో మంచినీటి పథకాలు ఏర్పాటు చేశారు. బావులు, పైప్‌లైన్లు, ట్యాంకులను నిర్మించారు. అయితే ఈ పనులు పూర్తయ్యాయా లేవా, పూర్తయితే వాటిని ప్రజలు ఏవిధంగా ఉపయోగించుకుంటున్నారు, వాటి నిర్వహణ ఎలా ఉందో తెల్సుకునేందుకు ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థకు బాధ్యతలను అప్పగించింది. ఈ మేరకు మండలానికి రెండు టీంలు వచ్చాయి. టీంలోని సభ్యులు శుక్రవారం ఎంపీపీ వెంకటేశ్, ఎంపీడీఓ సుద్దాల చంద్రయ్యను కలిసి తాము చేపట్టే కార్యక్రమాలను తెలిపారు.